TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు     తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 77 | సోమవారం 04-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

## యూపీ సీఎం యోగిని చంపేస్తాం.. ముంబై పోలీసులకు బెదిరింపు కాల్

- పది రోజుల్లోగా సీఎం పదవికి రాజీనామా చేయాలని వార్నింగ్
- లేదంటే బాబా సిద్దిఖీ తరహాలోనే ప్రాణాలు కోల్పోతాడన్న ఆగంతకుడు
- ట్రాఫిక్ పోలీసుల హెల్ప్ లైన్ సెంటర్ కు ఫోన్ కాల్



2లో

## చెరువు లోకి దూసుకెళ్లిన కారు.. 8 మంది మృతి



ఛత్తీస్‌గఢ్ లోని బల్‌రామ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి చెరువు లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. బుధబాగిచా ప్రాంతం నుంచి సూరజ్‌పూర్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. స్థానికులు, పోలీస్ సిబ్బంది సహాయంతో చెరువులో ఉన్న వాహనాన్ని బయటకు తీశారు. వాహనం లోనే ఆరుగురు మృతి చెందారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ప్రాణాలు కోల్పోయారని పోలీస్‌లు తెలిపారు. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## కేదార్ నాథ్ ఆలయం తలుపులు మూసివేత



శీతాకాలం ప్రవేశించడంతోపాటు వైదిక సంప్రదాయ విధానాల సందర్భంగా కేదార్‌నాథ్ ఆలయం తలుపులు ఆదివారం మూసివేశారు. ఈ సందర్భంగా 18 వేల మంది యాత్రికులు దర్శనం చేసుకున్నారు. ఆలయం తలుపుల మూసివేత ఆదివారం తెల్లవారు జామున 4 గంటలకు ప్రారంభమై, ఉదయం 8.30 గంటలకు ముగిసిందని బదిరీనాథ్ కేదారినాథ్ ఆలయ కమిటీ (బీకేటిసి) మీడియా ఇన్‌ఛార్జి హరీష్ గౌర్ వెల్లడించారు. ఈ యాత్రా సీజన్‌లో 16.5 లక్షల మంది కన్నా ఎక్కువ సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించి ఆరాధనలు చేశారని బీకేటిసి ఛైర్మన్ అజేంద్ర అజయ్ చెప్పారు.

# బీసీ కులగణనకు రేపటి లోగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటు

- బీసీ కులగణనపై తన నివాసంలో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి
- కులగణనకు ప్రత్యేక కమిషన్ ఉండాలన్న ఆర్.కృష్ణయ్య
- కృష్ణయ్య విజ్ఞప్తిని పరిశీలించాలన్న తెలంగాణ హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలపై మంత్రివర్గ సహచరులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. జూబ్లీహిల్స్ నివాసంలో బీసీ కులగణపై రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా.. తెలంగాణలో బీసీ కులగణనకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. రేపటిలోగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రేవంత్.. అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం చెప్పుకొచ్చారు. కులగణనపై ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవన్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకు రేపటిలోగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బీసీ కులగణనపై తన నివాసంలో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డితెలంగాణలో బీసీ కులగణనపై సీఎం రేవంత్ రెడ్డి నేడు తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, సంబంధిత అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కులగణన అంశంలో తెలంగాణ హైకోర్టు తీర్పుపై ఈ సమావేశంలో చర్చించారు. కులగణన కోసం ప్రత్యేక కమిషన్ వేయాలంటూ బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్య కోరుతుండగా... కృష్ణయ్య విజ్ఞప్తిని వెంటనే పరిశీలించాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. వారంలోగా దీనిపై నిర్ణయం వెలువరించాలని స్పష్టం చేసింది. హైకోర్టు ఆదేశాలపై సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ సహచరులతో చర్చించారు. హైకోర్టు ఆదేశాలపై రేపటిలోగా చర్యలు తీసుకోవాలంటూ, ప్రత్యేక కమిషన్ ఏర్పాటుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## “యుసిసి” అమలు చేస్తాం : అమిత్‌షా



**ఝార్ఖండ్ :** అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను కేంద్ర మంత్రి అమిత్‌షా ఆదివారం రాంచీలో విడుదల చేశారు. మేనిఫెస్టోకు సంకల్ప్ పత్ర అని నామకరణం చేశారు. ఈ సంకల్ప్‌పత్ర్‌లో బీజేపీ అనేక కీలక హామీలిచ్చింది. బీజేపీ ఝార్ఖండ్ రాష్ట్రంలో అధికారం లోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి) అమలు చేస్తామని(గిరిజనులకు మినహాయింపు), గోగో దీదీ స్కీమ్ కింద మహిళలకు నెలకు రూ. 2100 నగదు ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. ఝార్ఖండ్ నుంచి చొరబాటుదారులను తరిమేస్తాం, 21లక్షల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం, ఇంటింటికీ మంచినీటి కనెక్షన్, కెరీర్‌లో నిలదొక్కుకునేందుకు

మిగతా 2లో

## వక్ఫ్ సవరణ బిల్లు: చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకుంటారన్నదానిపై సర్వత్రా ఆసక్తి

- పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ బిల్లు తీసుకురానున్న కేంద్రం
- ఆ బిల్లుకు మద్దతు ఇవ్వవద్దంటూ చంద్రబాబుకు ముస్లిం నేతల విజ్ఞప్తి
- ఎన్డీయేలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ
- చంద్రబాబుకు ఇబ్బందికరంగా మారిన తాజా పరిణామాలు!




కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో, ముస్లిం వర్గాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో, కేంద్రం తీసుకురానున్న వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలంటూ టీడీపీ ముస్లిం నేతలు ఇటీవల సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందించారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మహ్మద్

మిగతా 2లో

## హైదరాబాద్‌లో పెరిగిన కాలుష్యం




**హైదరాబాద్:** వాయు కాలుష్యం డేంజర్ బెల్స్ మోగిస్తోంది. గత 72 గంటల్లో సిటీలో గాలి నాణ్యత క్షీణించింది. టపాసులు భారీగా కాల్చడంతో కాలుష్యం పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 10 శాతం కాలుష్యం ఎక్కువైందని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లో 171 గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదు కాగా కాప్రా, బొల్లారం, పటాన్‌చెరు, సోమాజిగూడ, సనత్ నగర్ అధికంగా వాయు కాలుష్యం పెరిగింది. రాష్ట్ర రాజధానిని వాయు కాలుష్యం కమ్మేస్తోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రకారం హైదరాబాద్‌లో 171 ఏక్యూఐ నమోదైంది. ఢిల్లీ తరహాలోనే హైదరాబాద్‌లో వాయు కాలుష్యం పెరిగిపోతుండటం నగరవాసులను కలవరపెడుతోంది. హైదరాబాద్‌లో వాయు కాలుష్యం కారణంగా గత దశాబ్దకాలంలో 6,000 మందికి పైగా మరణాలు సంభవించాయి. లాన్సెట్ ప్లానెట్ హెల్త్ సంస్థ విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం హైదరాబాద్‌లో ఒక్క 2023 లోనే వాయు కాలుష్యానికి సంబంధించి మరణాల సంఖ్య 1,597గా ఉంది. పొల్యూషన్ వల్ల దీర్ఘకాలిక రోగులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. గుండె, శ్వాసకోశ, మూత్రపిండాలు, కాలేయం, ఇతర దీర్ఘకాలిక జబ్బులు, సమస్యలున్న వారిపై వాయు కాలుష్యం తీవ్ర ప్రభావం చూపనుంది. అప్పర్ రెస్పిరేటరీ సమస్యలు, ముక్కులు కారడం, తుమ్ములు, గొంతు పొడిబారడం, గొంతు నొప్పి వల్ల కేసులు పెరుగుతున్న పరిస్థితి. నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుండటం, వాహనాల రద్దీ పెరిగిపోవడం.. పారిశ్రామిక కార్యకలాపాలు విస్తరించడం వల్లే గాలి నాణ్యత పడిపోతోందని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. హైదరాబాద్ లో కూడా గాలి కాలుష్యం

మిగతా 2లో

## గుజరాత్ గులాములు మీరు

**హైదరాబాద్:** కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన విమర్శలను బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ట్విట్టర్ వేదికగా తిప్పికొట్టారు. ఢిల్లీ చెప్పులు మోసే గుజరాత్ గులాములు..హామీలు ఎగ్గొట్టటంలో, అప్పులు తేవడంలో మీరు ప్రపంచ రికార్డు సాధించారని బిజెపి పాలనపై పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. రైతులకు ప్రతి నెల పింఛన్, పేదలకు ఉచిత విద్యుత్, సామాన్యుల ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు, రెండు కోట్ల ఉద్యోగాలు, విభజన హామీలు%ో% ఇలా చెప్పుకుంటూ పోతే మీరు ఎగ్గొట్టిన హామీలు చిన్నో పిల్లాడిని అడిగినా చెప్తారని ఎద్దేవా చేశారు. ఇక అప్పుల విషయానికొస్తే.. మీరు తెచ్చిన 150 లక్షల కోట్ల అప్పులు దేశానికి గుదిబండగా మారాయని,ఏటా మీ అప్పులకు వడ్డీలు కట్టేందుకే 11 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయని విమర్శించారు. పదేండ్ల మీ పాలనలో విద్వేశ ప్రచారం, విధ్వంస చర్యలు తప్ప దేశానికి మీరు చేసింది శూన్యమని, కాని కోతలు, వాతలతో సామాన్యుల నడ్డి విరచడంలో మీరు నిష్ణాతులని పొన్నం మండిపడ్డారు. ఆడబిడ్డల ప్రసూతి ప్రయోజనాల్లో కోత, విద్యార్థుల స్కాలర్షిప్ లలో కోత, వయోవృద్ధుల రైలు ప్రయాణ





రాయితీలకు కోత, రేషన్ కార్డుల్లో కోత, ఎరువుల సబ్సిడీలో కోత, గ్యాస్ సబ్సిడీలో కోత, ఉపాధి హామీ నిధుల్లో కోత, ఫసల్ బీమా లో కోత, సెస్ ల పేరుతో సామాన్యుల జేబులకు చిల్లులు, పెట్రోల్ డీజిల్ ధరల వాతలు మీ పాలన వైఫల్యానికి నిదర్శనాలని ఏకరవు పెట్టారు. అటువంటి మీరు 10 నెలల ప్రజా ప్రభుత్వంపై మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని, చేతనైతే తెలంగాణ హక్కులను కాపాడండని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించండని హితవు పలికారు. అంతేకాని అవాకులు చవాకులు పేలితే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదు గాక క్షమించదని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# "యుసిసి"అమలు చేస్తాం : అమిత్‌షా

రెండు సంవత్సరాల పాటు నిరుద్యోగ యువతకు రూ.2 వేల భృతి, యువతకు 2,87వేల ప్రభుత్వ ఉద్యోగాలు, 5 లక్షల స్వయం ఉపాధి అవకాశాలు,లక్ష్మీ జోహార్ యోజన కింద రూ.500 కి గ్యాస్ సిలిండర్, సంవత్సరానికి రెండు ఉచిత సిలిండర్లు, గిరిజన సంస్కృతి ప్రమోషన్‌కు పరిశోధన కేంద్రం ఏర్పాటు, తదితర హామీలు గుప్పించారు. రాష్ట్రంలో చొరబాటుదారులు ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని అమిత్‌షా హామీ ఇచ్చారు. చొరబాటుదారులు ఇక్కడికి వచ్చి ఆడపడుచులను ప్రలోభపెట్టి పెళ్లిళ్లు చేసుకుని భూములను ఆక్రమించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చొరబాటుదారులను ఆపకపోతే రాష్ట్ర సంస్కృతికి, ఉపాధికి , ఆడబిడ్డలకు భద్రత ఉండదని అన్నారు. సోరెన్ ప్రభుత్వ పాలనలో అక్రమ వలసదారుల సంఖ్య ఎక్కువ అవుతున్నందున సంతాల్ పరగణాలో గిరిజనజనాభా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారం లోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులు ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చట్టం తెస్తుందని తెలిపారు.రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫాం సివిల్ కోడ్) ప్రవేశ పెడతామని, అయితే గిరిజనులను అందులో నుంచి మినహాయిస్తామని వివరించారు. దేశం లోని అన్ని రాజకీయ పార్టీలకు భిన్నంగా బీజేపీ సంక్షేమ పథకాలను రూపొందిస్తోందని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు.

పేపర్ లీక్‌లకు పాల్పడుతున్న వారిపై సీబీఐ, సిట్ సోదాలు నిర్వహించి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఝార్కండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజలకు భద్రత కల్పించడంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ విఫలమయ్యారని మండిపడ్డారు. వారికి తగిన బుద్ధి చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని గెలిపించాలని కోరారు.తిరువనంతపురం : త్రిశ్శూర్ పూరం అనేది కేరళలో ప్రసిద్ధమైన ఉత్సవం. లోక్‌సభ ఎన్నికల సమయంలో త్రిశ్శూర్ నుంచి పోటీకి దిగిన సురేశ్ గోపీ, ఈ ఉత్సవానికి తన వాహనంలో కాకుండా, అంబులెన్స్‌లో వచ్చారు. దీన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. సురేశ్ గోపీకి సహాయం చేసేందుకే ఉత్సవానికి అంతరాయం కలిగించినట్టు ఆరోపించాయి. నాటి నుంచి దీనిపై వివాదం నడుస్తోంది.

తాజాగా దీనిపై పోలీస్‌లు కేసు నమోదు చేశారు. అయితే కేంద్ర మంత్రి సురేశ్‌గోపీ ఇవన్నీ ఆరోపణలని తోసి పుచ్చారు. " నా సొంత కారులోనే అక్కడికి వచ్చాను. నేను అంబులెన్స్‌లో రావడం ఎవరైనా చూశారా ? ఒకవేళ చూస్తే అందుకు తగిన ఆధారాలు చూపించాలి. మీరు నిజాన్ని బయటపెట్టాలంటే , ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆధ్వర్యం లోని పోలీస్‌ల విచారణ సరిపోదు. ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను సీబీఐకు అప్పగించాలి. నేను అన్నింటికీ సిద్ధంగా ఉన్నా" అంటూ సవాల్ విసిరారు.

# హైదరాబాద్‌లో పెరిగిన కాలుష్యం

ఎక్కువైంది. నగరంలో ఇటీవల గాలి నాణ్యతలో గణనీయమైన క్షీణత కనిపిస్తోంది. దీపావళి వేడుకల సమయంలో గాలి కాలుష్యం పెరిగింది. గత 72 గంటల్లో నగరంలో గాలి నాణ్యత బాగా క్షీణించిందని చెబుతున్నారు.భారీగా బాణసంచా కాల్చడమే దీనికి కారణంగా వివరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వాయు కాలుష్యం 10% పెరిగింది. కాప్రా, బొల్లారం, పటాన్‌చెరు, సోమాజిగూడ, సనత్‌నగర్ లో గాలి కాలుష్యం పెరిగింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఆమోదయోగ్యమైన పరిమితి 60 ఉండగా చాలా ప్రాంతాల్లో171పై నమోదు అయింది. సోమాజిగూడలో 105 ఏక్యూఐ నమోదు కాగా, న్యూ మలక్‌పేట 335కి చేరుకుంది. యు.ఎస్ కాన్సులేట్ అబ్జర్వేటరీలో 475 గా నమోదైంది.ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం : గాలి కాలుష్యం మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాలను చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాలుష్యం శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుందని హెచ్చరిస్తున్నారు. శ్వాసకోశ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని, ఆస్తమా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అధిక స్థాయి వాయు కాలుష్యానికి స్వల్పకాలిక బహిర్గతం దగ్గు, శ్వాసలోపం, ఛాతీ బిగుతు వంటి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంటున్నారు. దీర్ఘకాలిక ఎక్స్పోజర్ ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండెపోటు కారణమవుతాయని హెచ్చరిస్తున్నారు. కాలుష్యం చిన్న పిల్లలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, వాయు కాలుష్యం పిల్లలలో ఊపిరితిత్తుల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. ఇది యుక్తవయస్సు వరకు కొనసాగే దీర్ఘకాలిక ఆరోగ్య పరిణామాలకు దారితీస్తుందని చెబుతున్నారు.గ్రేటర్‌లో రికార్డు స్థాయిలో ఎయిర్ పొల్యూషన్ : హైదరాబాద్ నగరంలో వాయు కాలుష్యం భారీగా పెరిగింది. దీపావళి ఎక్కడ చూసినా టపాసుల పేలుళ్లతో నగరం హోరెత్తిపోయింది. దీంతో ఓ వైపు కాలుష్యంతో పాటు మరోవైపు శబ్ద కాలుష్యం కూడా పెరిగింది. గడిచిన 48 గంటల్లో నగరంలో గాలి నాణ్యత పూర్తిగా దిగజారింది. గతేడాదితో పోలిస్తే ఈసారి 10 శాతం మేర ఎయిర్ పొల్యూషన్ పెరిగింది. కాప్రా, బొల్లారం, పటాన్‌చెరు, సోమాజిగూడ, సనత్ నగర్‌లో అధికంగా వాయు కాలుష్యం పెరిగింది. గాలిలో ప్రమాదకరస్థాయిలో దుమ్ము ధూళి కణాలు పెరిగినట్లు నిపుణులు గుర్తించారు. సిటీలో నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి కారకాలు పెరిగినట్లు అధికారులు గుర్తించారు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్171కు పెరిగింది. 60 పాయింట్లలోపు ఉండాల్సి ఉండగా సోమాజిగూడలో 105, హెచ్‌సీయూ, న్యూమలక్‌పేటలో 335 ఐక్యూఐ, జూపార్క్ వద్ద 91, కేపీహెచ్‌బీ ఫేజ్-2 వద్ద 84, కోకాపేట వద్ద 81 పాయింట్లుగా నమోదు అయినట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరించింది.

# శ్రీనగర్ ఉగ్ర నిరోధక చర్యలో బిస్కట్ల కీలక పాత్ర

%జమ్మూ కాశ్మీర్‌లో ఒక ఉన్నత స్థాయి ఉగ్ర కమాండర్‌ను మట్టుబెట్టడానికి దారి తీసిన జయప్రదమైన ఉగ్ర నిరోధక కార్యక్రమంలో వ్యూహాత్మక ప్రణాళికే కాకుండా సంప్రదాయేతర పరిష్కారం బిస్కట్లు కూడా కీలక పాత్ర పోషించాయి. పాకిస్తాన్ కేంద్రంగా గల ఉగ్ర సంస్థ లష్కర్ ఎ తయ్యిబా కమాండర్ ఉస్మాన్‌పై సాగిన ఆ కార్యక్రమంలో వీధి కుక్కల వల్ల ఎదురైన సమస్యను అధిగమించడంలో బిస్కట్ల ప్రాముఖ్యాన్ని సీనియర్ అధికారులు ప్రధానంగా ప్రస్తావించారు. శ్రీనగర్‌లో జనసమ్మర్దం అధికంగా గల ఖన్యార్ ప్రాంతంలో శనివారం రోజంతా సాగిన ఎన్‌కౌంటర్‌లో ఉస్మాన్ హతుడయ్యాడు. జెకె వేసవి రాజధాని శ్రీనగర్‌లో రెండు సంవత్సరాలకు పైగా కాలంలో అది గణనీయమైన తొలి ఎన్‌కౌంటర్ అయింది. స్థానిక పోలీసులు, కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం (సిఆర్‌పిఎఫ్) సంయుక్త కృషితో ఆ కార్యక్రమం సాగింది.



లోయ ప్రాంతం గురించి క్షుణ్ణంగా తెలిసిన ఉస్మాన్ 2000 దశకం ఆరంభంలోని తన తొలి కార్యకలాపాల నుంచి అసంఖ్యాక ఉగ్ర దాడులకు సూత్రధారిగా గణనీయ పాత్ర పోషించాడు. పాకిస్తాన్‌లో కొంత కాలం గడిపిన తరువాత అతను 201617 కాలంలో ఈ ప్రాంతంలోకి తిరిగి చొరబడ్డాడు. నిరుడు పోలీస్ ఇన్‌స్పెక్టర మస్రూర్ వనిని కాల్చిచంపిన ఘటనలో అతనికి పాత్ర ఉందని తెలుస్తోంది. ఒక నివాస ప్రాంతంలో ఉస్మాన్ ఉన్నాడని వేగులు సమాచారం ఇచ్చినప్పుడు పకడ్బందీగా తొమ్మిది గంటల పాటు ప్రణాళికతో సాగించిన ఆ కార్యక్రమం ఇతర విధాలైన నష్టం లేకుండా విజయవంతమైంది. అక్కడ వీధి కుక్కల ఉనికి తీవ్ర ఆందోళన కలిగించింది. వాటి అరుపులు ఉగ్రవాదిని అప్రమత్తం చేసే ప్రమాదం ఉంది. దానిని అధిగమించేందుకు అన్వేషణ బృందాలకు బిస్కట్లు సమకూర్చారు. వారు తమ లక్షం చేరుకుంటున్నప్పుడు కుక్కలను సముదాయించేందుకు బిస్కట్లు వినియోగించారు. భద్రత బలగాల మొత్తం మోహరింపును ఫజర్ (తెల్లవారు జాము ప్రార్థనల) ముందు పూర్తి చేశారు. 30 గృహాలకు భద్రత దళాలు రక్షణ వలయం ఏర్పాటు చేశారు.ఎకె47, ఒక పిస్టల్, అసంఖ్యాక గ్రనేడ్లు కలిగి ఉన్న ఉస్మాన్ భద్రత బలగాలతో ముమ్మరంగా కాల్పుల పోరుకు దిగాడు. ఆ ఘర్షణ సమయంలో కొన్ని గ్రనేడ్లు పేలాయి. దానితో ఇంటిని అగ్నిజ్వాలలు చుట్టుముట్టాయి. మంటలు చుట్టుపట్ల కట్టడాలకు వ్యాపించకుండా చూసేందుకు భద్రత సిబ్బంది వాటిని వెంటనే చల్లార్చారు. అనేక గంటల పాటు ఉద్ధృతంగా సాగిన కాల్పుల పోరు తరువాత ఉస్మాన్‌ను మట్టుబెట్టారు. ఆ ఎన్‌కౌంటర్‌లో నలుగురు భద్రత సిబ్బంది గాయపడ్డారు. వారి పరిస్థితి స్థిరంగా ఉందని తెలుస్తోంది. ఆ ఎన్‌కౌంటర్ భద్రత బలగాలకు ముఖ్యంగా ఎల్‌ఇటి అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌టి)పై గణనీయ విజయం అయింది. టిఆర్‌టి ఇటీవలి కాలంలో స్థానికేతర కూలీలు, భద్రత సిబ్బందిని లక్షం చేసుకుంటున్నది.


# సమస్యల పరిష్కారం కోసమే ఫోన్ ఇన్ కార్యక్రమం

**ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఫోన్ ఇన్ కార్యక్రమం**

**భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, నీటి, మురికి కాలువలు, ఫారెస్ట్, పెన్షన్ సమస్యలపై ఫోన్ కాల్స్**

**సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని ఎమ్మెల్యే హామీ**

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు)నవంబర్ 03 :**ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమం లో భూ వివాదాలు, ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, నీటి మరియు పెన్షన్ సమస్యలపై పలు కాల్స్ వచ్చాయి. ఆయన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ఉట్నూర్‌లో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రతినిధికి తెలియజేయవచ్చు.ఈ కార్యక్రమంలో భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, నీటి సరఫరా, మురికి కాలువలు, ఫారెస్ట్ సంబంధిత విషయాలు, పెన్షన్ సమస్యలపై అనేక ఫోన్ కాల్స్ అందించబడ్డాయి. ఎమ్మెల్యే పటేల్ స్పందిస్తూ, ఈ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, ప్రభుత్వానికి అవసరమైన విషయాలను తెలియజేయడం, మరియు ప్రాదేశిక అభివృద్ధిని సాధించడం ప్రధాన లక్ష్యం అని అన్నారు.

## ఆంజనేయ స్వామి గుడి గర్భాలయ స్టోన్ కోసం 1,35,000 వేల విరాళం



**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 03 :**శివ భక్త మార్కండేయ దేవాలయ పునర్నిర్మాణంలో ఆంజనేయ స్వామి గుడి గర్భాలయ స్టోన్ కోసం 1,35, 000 (అక్షరాల ఒక లక్ష ముప్పై ఐదు వేల రూపాయలు) విరాళంగా ఇవ్వడం జరిగిందిలి వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివ భక్త మార్కండేయ మహర్షి, వినాయ కుడి, సుబ్రహ్మణ్యేశ్వరుని, ఆంజనేయస్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము ఈ కార్య క్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ధ్యావ నపల్లి రాజారాం , ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, అన్నం నాగరాజ్,కోశాధికారి బేతు భాస్కర్, ప్రచార కార్యదర్శి ధ్యావనపల్లి గణేష్, దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి చిన్న చిన్నయ్య మరియు పిన్నంశెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుని కడుపులో 56 లోహపు వస్తువులు



ఉత్తర ప్రదేశ్‌లోని హత్రాస్‌లో 15 ఏళ్ల బాలుని కడుపులో నుంచి 56 లోహపు వస్తువులు తొలగించేందుకుఢిల్లీలోని ఒక ఆసుపత్రిలో పెద్ద శస్త్రచికిత్స జరిగిన మరునాడు మరణించాడు. వాటిలో బ్యాటరీలు, బ్లేడ్లు, మేకులు, ఇతర లోహపు ముక్కలు కూడా ఉన్నాయి. తొమ్మిదవ తరగతి విద్యార్థి అయిన ఆదిత్య శర్మ శరీరం లోపల అనేక పరాయి వస్తువులు బహిర్గతం కావడం వైద్య లోకాన్ని దిగ్భ్రమపరచిందని, తమ కుటుంబం వణికిపోయిందని బాలుని తండ్రి,హత్రాస్‌కు చెందిన మెడికల్ రిప్రజెంటేటివ్ సంచిత్ శర్మ 'పిటిఐ'తో చెప్పారు. బాలుడు ఢిల్లీ సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో సర్జరీ మరునాడు మరణించినట్లు, అతని హృదయ స్పందన రేటు బాగా పెరిగిపోయినట్లు, బిపి ఆందోళనకరంగా పడిపోయినట్లు సంచిత్ శర్మ తెలిపారు. ఉత్తర ప్రదేశ్, జైపూర్, ఢిల్లీలోని వివిధ ఆసుపత్రుల్లో పలు వైద్య పరీక్షల్లో పరాయి వస్తువులను కనుగొన్నట్లు ఆయన చెప్పారు. తమ కుమారుడు తీవ్ర కడుపు నొప్పి, శ్వాస సంబంధిత ఇబ్బందుల గురించి ఫిర్యాదు చేసిన తరువాత తమ కుటుంబం ఇక్కట్లు మొదలయ్యాయని సంచిత్ తెలిపారు.

# యూపీ సీఎం యోగిని చంపేస్తాం.. ముంబై పోలీసులకు బెదిరింపు కాల్

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి ఒకరు ముంబై పోలీసులకు ఫోన్ చేశాడు. పది రోజుల్లోగా యోగి తన పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించాడు. లేదంటే బాబా సిద్దిఖీ లాగా యోగి ఆదిత్యనాథ్ కూడా చనిపోతాడని బెదిరించాడు. ఈమేరకు ముంబై ట్రాఫిక్ పోలీసుల హెల్ప్ లైన్ సెంటర్ కు శనివారం సాయంత్రం ఓ వ్యక్తి ఫోన్ చేసి వార్నింగ్ ఇచ్చాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సదరు ఫోన్ కాల్ ఎవరు చేశారు.. ఎక్కడి నుంచి చేశారనే వివరాలు ఆరా తీస్తున్నారు. బెదిరింపులకు పాల్పడ్డ ఆగంతకుడిని పట్టుకునేందుకు దర్యాప్తు ప్రారంభించారు.మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్సీపీ (అజిత్ వర్గం) నేత బాబా సిద్దిఖీ గత నెలలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. బాంద్రాలో కుమారుడు, ఎమ్మెల్యే జీశాన్ సిద్దిఖీ ఆఫీసు ముందు బాబా సిద్దిఖీపై దుండగులు కాల్పులు జరిపారు. బుల్లెట్ గాయాలతో కుప్పకూలిన సిద్దిఖీ.. ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయారు. ఈ హత్యకు పదిహేను రోజుల ముందు సిద్దిఖీకి బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. కాగా, సల్మాన్ ఖాన్ కు ఆత్మీయుడు కావడం వల్లే బాబా సిద్దిఖీని హత్య చేశామంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుంది. సల్మాన్ ఖాన్ ను కూడా తుదముట్టిస్తామని బెదిరించింది. బాబా సిద్దిఖీ కుమారుడు జీశాన్ సిద్దిఖీకి కూడా బెదిరింపులు వచ్చాయి. తాజాగా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ను చంపేస్తామంటూ ఫోన్ కాల్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

# వక్ఫ్ సవరణ బిల్లు: చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకుంటారన్నదానిపై సర్వత్రా ఆసక్తి

**పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ బిల్లు తీసుకురానున్న కేంద్రం**

**ఆ బిల్లుకు మద్దతు ఇవ్వవద్దంటూ చంద్రబాబుకు ముస్లిం నేతల విజ్ఞప్తి**

**ఎన్డీయేలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ**

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లు తీసుకువచ్చేందుకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో, ముస్లిం వర్గాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో, కేంద్రం తీసుకురానున్న వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలంటూ టీడీపీ ముస్లిం నేతలు ఇటీవల సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందించారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మహ్మద్ ఫజ్లుర్ రహీమ్ ముజాదిది నేతృత్వంలో ముస్లిం నేతలు చంద్రబాబును కలిశారు. వక్ఫ్ సవరణ బిల్లు-2024కి మద్దతు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. మరి, సొంత పార్టీకి చెందిన ముస్లిం నేతల విజ్ఞప్తి పట్ల చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయేకి భాగస్వామ్యపక్షంగా టీడీపీ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. వక్ఫ్ బిల్లును వ్యతిరేకించడమేంటే ఎన్డీయేను వ్యతిరేకించడమే అవుతుంది. ఇదిలా ఉంటే... లోక్ సభలో ఈ బిల్లు ఆమోదం పొందాలంటే టీడీపీ మద్దతు ఎంతో అవసరం. టీడీపీకి 16 మంది ఎంపీల బలం ఉంది. మరోవైపు పార్టీ ప్రయోజనాలు, రాష్ట్రంలో ముస్లింల మద్దతు... ఇలా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని చూస్తే వక్ఫ్ సవరణ బిల్లు చంద్రబాబుకు ఇబ్బందికరంగా మారనుంది. చంద్రబాబును కలిసిన టీడీపీ ముస్లిం నేతలు, ఈ వక్ఫ్ సవరణ బిల్లు-2024 ముస్లిం సమాజానికి హానికరం అని పేర్కొన్నారు. అక్టోబరు 23న చంద్రబాబును కలిసిన వారిలో రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, మండలి మాజీ చైర్మన్ షరీఫ్ కూడా ఉన్నారు. ఈ వక్ఫ్ సవరణ బిల్లు తప్పుడు ప్రయోజనాలతో కూడుకున్నదని వారు చంద్రబాబుకు వివరించారు. ముస్లిం నేతల విజ్ఞప్తి పట్ల చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమిలోని ఇతర భాగస్వాములతో చర్చించి ఓ నిర్ణయానికి వస్తామని తెలిపారు. కాగా, ముస్లిం నేతలు చంద్రబాబును కలిసిన అనంతరం కీలక పరిణామం చోటుచేసుకుంది. టీడీపీ అధినాయకత్వం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీఎస్ అమీర్ బాబును ఢిల్లీ పంపించింది. ఢిల్లీలో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఇతర ముస్లిం సంఘాల నేతలను కలిసి, వక్ఫ్ సవరణ బిల్లు పట్ల ఉన్న అభ్యంతరాలపై చర్చించాలని అమీర్ బాబుకు సూచించింది. ఫజ్లుర్ రహీమ్ ముజాదిది నేతృత్వంలో ముస్లింనేతలు చంద్రబాబును కలిశారు. వక్ఫ్ సవరణ బిల్లు-2024కి మద్దతు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. మరి, సొంత పార్టీకి చెందిన ముస్లిం నేతల విజ్ఞప్తి పట్ల చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయేకి భాగస్వామ్యపక్షంగా టీడీపీ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. వక్ఫ్ బిల్లును వ్యతిరేకించడమేంటే ఎన్డీయేను వ్యతిరేకించడమే అవుతుంది. ఇదిలా ఉంటే... లోక్ సభలో ఈ బిల్లు ఆమోదం పొందాలంటే టీడీపీ మద్దతు ఎంతో అవసరం. టీడీపీకి 16 మంది ఎంపీల బలం ఉంది. మరోవైపు పార్టీ ప్రయోజనాలు, రాష్ట్రంలో ముస్లింల మద్దతు... ఇలా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని చూస్తే వక్ఫ్ సవరణ బిల్లు చంద్రబాబుకు ఇబ్బందికరంగా మారనుంది. చంద్రబాబును కలిసిన టీడీపీ ముస్లిం నేతలు, ఈ వక్ఫ్ సవరణ బిల్లు-2024 ముస్లిం సమాజానికి హానికరం అని పేర్కొన్నారు. అక్టోబరు 23న చంద్రబాబును కలిసిన వారిలో రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, మండలి మాజీ చైర్మన్ షరీఫ్ కూడా ఉన్నారు. ఈ వక్ఫ్ సవరణ బిల్లు తప్పుడు ప్రయోజనాలతో కూడుకున్నదని వారు చంద్రబాబుకు వివరించారు. ముస్లిం నేతల విజ్ఞప్తి పట్ల చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమిలోని ఇతర భాగస్వాములతో చర్చించి ఓ నిర్ణయానికి వస్తామని తెలిపారు. కాగా, ముస్లిం నేతలు చంద్రబాబును కలిసిన అనంతరం కీలక పరిణామం చోటుచేసుకుంది. టీడీపీ అధినాయకత్వం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీఎస్ అమీర్ బాబును ఢిల్లీ పంపించింది. ఢిల్లీలో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఇతర ముస్లిం సంఘాల నేతలను కలిసి, వక్ఫ్ సవరణ బిల్లు పట్ల ఉన్న అభ్యంతరాలపై చర్చించాలని అమీర్ బాబుకు సూచించింది.

# మండుతున్న బొగ్గు ధర



సింగరేణిలో బొగ్గు ఉత్పాదక వ్యయం అధికంగా ఉన్నందున దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థలపై ఆర్థికభారం ఎక్కువగా ఉంటోంది. ఈ మేరకు బొగ్గు సరఫరా చేస్తున్న మహానది కోల్ ఫీల్డ్, వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ సంస్థలతో పోలిస్తే సింగరేణి బొగ్గు ధర సగటున వివిధ గ్రేడ్‌లను పరిశీలిస్తే దాదాపు 2 రెట్లు ఎక్కువగా ఉంది. ఇది దేశంలోనే అత్యధికమని అధికార వర్గాలు అంటున్నాయి. సింగరేణి బొగ్గు ధరలను దేశంలోని ఇతర కంపెనీలతో పోల్చి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించింది. నాణ్యతను బట్టి బొగ్గును గ్రేడ్‌లవారీగా ధరలు నిర్ణయించి విక్రయిస్తారు. ఈ మేరకు మట్టి, బూడిద శాతాలు తక్కువగా ఉండే జీ5 గ్రేడ్ బొగ్గును (టన్నుకు) సింగరేణి రూ.5,685కి విక్రయిస్తే మహానది, వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ రూ.2,970కే అమ్ముతున్నాయి. అలాగే జీ16 గ్రేడ్‌ను సింగరేణి రూ.1,620కి విక్రయిస్తుంటే మహానది రూ.514, వెస్ట్రన్ రూ.614కే ఇస్తున్నాయి.

ఇలా జీ5 నుంచి జీ17 దాకా ఒక్కో గ్రేడ్ ధర టన్నుకు ఎంతనేది వివరిస్తూ సింగరేణి సంస్థ తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేసింది. సింగరేణిలో ఖర్చులు చాలాఎక్కువగా ఉండటంతో పాటు కార్మికులు, భారీయంత్రాల వినియోగ సమయం చాలా తక్కువగా ఉన్నందున బొగ్గు టన్నుకు సగటు ఉత్పాదక వ్యయం అధికంగా ఉన్నట్లు వివరించింది. ఈ వ్యయాన్ని గణనీయంగా తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఎక్కువగా జీ9, జీ10, జీ11, జీ12 గ్రేడ్‌ల బొగ్గును సింగరేణి సరఫరా చేస్తోంది. ఈ గ్రేడ్‌ల బొగ్గులో నాణ్యత తక్కువగా ఉండటం వల్ల విద్యుదుత్పత్తి కోసం మండించినప్పుడు అధిక పరిమాణంలో వినియోగించాల్సి వస్తోందని విద్యుత్ ఇంజినీర్లు తెలిపారు. సింగరేణి నుంచి సరఫరా అవుతున్న బొగ్గులో నాణ్యత లేక బూడిద ఎక్కువగా వెలువడుతోందని, మట్టిని తొలగించి నాణ్యమైనది పంపాలని తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ(జెన్‌కో) కూడా ఇటీవల సింగరేణికి రెండుసార్లు లేఖలు రాసింది.

## బాధ్యుల పై కఠినంగా చర్యలు తీసుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**భూపాలపల్లి ( మన వెలుగు ) నవంబర్ 03 :**వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి శిశువు మరణానికి కారణమైన బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత మహిళలను కలిసి వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు, జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ... కాటారం మండల%శీ% లోనీ దంతాలపల్లి గ్రామానికి చెందిన తోట హరిత గత సోమవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా డాక్టర్ మౌనిక సాధారణ డెలివరీ అవుతుందని చెప్పి మూడు రోజులు హాస్పిటల్ లో ఉంచి సరి అయిన వైద్యం అందించక పోవడంతో కడుపులో శిశువు చనిపోవడం జరిగిందని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మరణించిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రు లో సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. సమస్యలపై స్పందించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, ఈ విషయంపై కలెక్టర్ ,స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జోడు శ్రీనివాస్, ఊర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి, పంతకాని సడవలి, నరివెద్ది శ్రీను, జక్కు శ్రావణ్ ,వంగళ రాజేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

## సంఘం భవన నిర్మాణం ప్రొసీడింగ్ కాపీని

## అందచేసిన మాజీ ఎమ్మెల్యే



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 03 :** తానూర్ మండలంలోని ఉమ్రీ (కే) గ్రామంలో సాహిత్య రత్న అన్న భావు సాటే కమిటీ సభ్యులకు 2 లక్షల 50 వేయిల రూపాయల ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి- జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకి ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర బాయి రాజన్న, మాజీ జడ్పీటీసీ- అన్న భావు సాటే క్రాంతి సేనా రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం భలే రావు, చాక్ పెల్లి మాజీ సర్పంచ్ మాక్బుల్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ చిలింకర్ గంగాధర్, సినిమా డైరెక్టర్ కొత్తూర్ శంకర్, చిలింకర్ శంకర్,చిలింకర్ మనోహర్, చిలింకర్ వెంకట్, చిలింకర్ లక్ష్మణ్, శ్రీకాంత్, చిలింకర్ సాయినాథ్, చిలింకర్ ప్రసాద్, విక్రం చిలింకర్, గైక్వాడ్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లర్లతో పోలీసుల దోస్తీ

## ఇద్దరు ఎస్ఐలు ఒక హెడ్ కానిస్టేబుల్ మరో కానిస్టేబుల్ సస్పెండ్

## నలుగు పోలీసులను సస్పెండ్ చేసిన ఐజీ



**సంగారెడ్డి ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 03 :** గంజాయి స్మగ్లర్స్ తో సంబంధాలుకొనసాగుతున్న ఇద్దరు ఎస్ఐలు, ఒక హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ను మల్టీ జోన్ 2, ఐజీ వి సత్యనారాయణ సస్పెండ్ చేశారు. పఠాన్ చెరు పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న మూడ్ అంబారియా నాయక్ తో పాటు వీఆర్ లో ఉన్న ఎస్.ఐ వినయ్ కుమార్, సీసీఎస్ లో హెడ్ కానిస్టేబుల్ మారుతీ నాయక్, ఏఆర్ కానిస్టేబుల్ మధు మీద వేటు పడింది. ఈ యేడాది మే లో మనూర్ మండలం సనత్పూర్ లో ఓ వాహనాన్ని అడ్డుకొని 120 కిలోల గంజాయిని తమ వాహనంలోకి తీసుకొని అ వాహనంతో సహా నేరస్థులను వదిలేశారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠాను నిజామాబాద్ వర్ని దగ్గర అడ్డుకొని అక్కడి నుంచి వారిని నారాయఖేడ్ తీసుకొని వచ్చి 400 ప్యాకెట్ల గంజాయి ని తీసుకొని వాహనంతోసహా నేరస్థుడిని వదిలేశారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న మల్లుగొండ, మల్లేష్ నాయక్, లకాన్ పట్టుకొని బీడీఎల్ భానూర్ పోలీసులు విచారించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీస్ శాఖ నార్కోటిక్ బ్యూరోలు ప్రతిష్టాత్మకంగా పై ఉక్కు పాదం మోపడం వల్ల సత్ఫలితాలు వస్తున్న తరుణంలో ఒకరిద్దరూ చేసే ఇటువంటి అరాచకాల వల్ల పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలుగుతుందని ఐజి సత్యనారాయణ తెలిపారు.

# మున్సిపల్ కార్మికులందరిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలి

**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 03 :**మహాజన్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర స్టాఫ్ %ಆ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాలుగో మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే రవిచంద్రన్,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరై ప్రసంగించారు. కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వానారు. కార్మిక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులందరినీ తక్షణమే పర్మనెంట్ చేయాలని కార్మికులకు తక్షణమే పిఆర్సి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారు ఈఎస్ఐ డిస్పెన్సరీ తక్షణమే ఏర్పాటు చేయాలి అధికారులు. తెలంగాణ రాష్ట్రంలోనే మున్సిపల్ కార్మికులందరికీ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే పదవి విరమణ పొందిన జీ.గంగమ్మ కు రాష్ట్ర నాయకులు సన్మానం చేయడం జరిగింది. అనంతరం మెట్ పల్లి మున్సిపాలిటీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. 28 మంది కౌన్సిల్ సమితి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు బి.మధురమ్మ , సలహాదారులు హుస్సేన్ , అధ్యక్షులు బి.లక్ష్మణ్ , కార్యనిర్వాక అధ్యక్షులు ఎల్ మహేష్ కుమార్ , ఉపాధ్యక్షులుగా ఎల్ సంజీవ , డి.తిరుపతమ్మ , ప్రధాన కార్యదర్శి టి.నవీన్ , సహాయ కార్యదర్శులుగా ఎల్. మహేష్ , బి.నర్సయ్య , డి.లక్ష్మి , ఆర్గనైజర్ సెక్రెటరీలు యు.శ్రీను ,జై.సాయిలు , కోశాధికారి ఎల్.శ్రీకాంత్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఆరుగురుని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత ఎల్ శ్రీకాంత్ వహించారు. ఈ కమిటీని రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా ఏనుకున్న కమిటీని ప్రకటిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# హైదర్నగర్ గ్యార్వీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి ( మన వెలుగు ) నవంబర్ 03 :** హైదర్నగర్ గ్రామ పరిధిలోని దర్గా వద్ద ముస్లిం మైనార్టీ ప్రజలు పెద్దయెత్తున నిర్వహించిన గ్యార్వీ వేడుకల్లో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పర్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని అన్నీ మతాలు కులాలు ఒక్కటే అనే విషయాన్ని గుర్తించి మత సామరస్యంతో అందరూ ముందుకు వెళ్లాలని అన్నారు. అన్నీ మతాల సారం ఒక్కటేనని, ఒకరికి ఒకరూ ప్రేమా ఆప్యాయతలతో సహాయపడుతూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. హైదర్నగర్ ప్రాంతం తనకు రాజకీయంగా పుట్టినిల్లు వంటిదన్నారు. ప్రజా ప్రతినిధిగా మొదటి ప్రస్థానం హైదర్నగర్ లో మొదలయ్యిందని అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందటం జరిగిందన్నారు. తనను కౌన్సిలర్ గా గెలిపించిన హైదర్నగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేసినట్లు తెలిపారు. శ్మశాన వాటికలకు, పాఠశాలలకు, ప్రార్థన స్థలాల కోసం భూములను ఆరోజుల్లోనే ఇప్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మొహమ్మద్ గౌసుద్దీన్, గొట్టిముక్కల బాస్కర్ రావు, స్థానిక నాయకులు కలీమ్, నక్క శ్రీనివాస్, న్యాయవాది శ్రీకాంత్, నర్సింగరావు, వెంకటేష్, సలీమ్, మహిళ నాయకురాలు జుబేదా బేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్



**సిద్దిపేట ( మన వెలుగు ) నవంబర్ 03 :**తెలంగాణ రైతును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్డును పడేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఆదివారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తడిసిన వడ్లను ఈ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదన్నారు. అయితే ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై తడిసిన వడ్లు కొనుగోలు చేయ్యాలంటూ తీవ్ర ఒత్తిడి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా హరీశ్ రావు గుర్తు చేశారు.ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అలా.. అధికారంలో ఉన్నప్పుడు ఇలా వ్యవహరించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. రైతు బంధు, వడ్లకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ సర్కార్‌ను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కల్లాల వద్ద వడ్ల కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.వడ్ల కొనుగోలు కోసం కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో ఈ రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. రైతుల పరిస్థితి గాల్లో దీపంలాగా మారిందన్నారు. రైతులకు వడ్ల కోసం మంచి బస్తాలు సైతం ఈ ప్రభుత్వం అందించడం లేదంటే.. ఈ ప్రభుత్వ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందని తెలిపారు.రేవంత్ ప్రభుత్వానికి రైతుల మద్దతు కావాలి.. కానీ వారు పండించే వడ్లకు మాత్రం కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వరని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల ముందు.. క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తానని ఇదే రైతులకు ఇదే రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీ నేటికి అమలు కావడం లేదని చెప్పారు. అయితే ప్రభుత్వం రైతులకు ఇస్తున్న బస్తాలు నాణ్యత లేకపోవడంతో.. క్వింటాకు రూ. 1000 మేర రైతు నష్ట పోతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. అలాగే రైతులకు కనీన గిట్టుబాట ధర కూడా రావడం లేదంటూ రైతులు ఆందోళన చెందుతన్నారని ఈ సందర్బంగా హరీశ్ రావు పేర్కొన్నారు. వడ్ల రైతుల పరిస్థితులపై వెంటనే సమీక్ష నిర్వహించి.. చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నేటికి ఎన్ని క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారో... అలాగే నేటి వరకు రైతుల నుంచి మీరు ఎన్ని క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారో చెప్పాలని ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# బామ్మర్ది టిల్లు.. బావ సొల్లు

## బీఆర్ఎస్ నేతలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు

**హైదరాబాద్ ( మన వెలుగు ) నవంబర్ 03 :**బామ్మర్ది టిల్లు.. బావ సొల్లు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇచ్చిన హామీల మీద బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఇచ్చిన రెండు మేనిఫె స్టోలు.. తమ ప్రభుత్వ ఒక్కో మేనిఫెస్టో తీసుకుని చర్చకు రావాలి.. తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పది నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని స్పష్టం చేశారు.కేసీఆర్ పదేళ్లలో పది సార్లు కూడా సచివాలయంలో కూర్చున్న దాఖలాలు లేవని విమర్శలు చేశారు. తెలంగాణకు ఎంత వడ్డీ ఉంది అనేది నెల రోజుల తర్వాత తేలిందని అన్నారు.నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను తుంగలో తొక్కారని మండిపడ్డారు. చివరకు అందరికీ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని చెప్పుకొచ్చారని అన్నారు.

**బావ, బామ్మర్ది మధ్య పోటీ...**

నా కోసం కన్నవా అని మీ బామ్మర్ది అంటాడు.. హమాలీ పని చేసుకోండి అని మీ మంత్రి అంటారు. మా ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాల లెక్కలు చెబుతాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ట్వీట్‌కి రేవంత్ రెడ్డి స్పందిస్తే.. దానికి హరీష్ రావు ట్వీట్ చేశారు. మా ప్రభుత్వం మీద అపవాదు వేయడం తప్ప మెరుగైన పాలన అందించేలా సలహాలు ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ హయాంలో రుణమాఫీకి వడ్డీ మాత్రమే కట్టారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఎన్ని కష్టాలు ఎదురైనా రుణమాఫీ చేశారు. మీకన్నా మెరుగైన పాలన అందించామా లేదా చెప్పండి. బీఆర్ఎస్ అధ్యక్ష పదవికి నోటిఫికేషన్ పడింది. దానికోసం బావ, బామ్మర్ది మధ్య పోటీ పెరిగింది.బీఆర్ఎస్ పార్టీనీ తెలంగాణ కోసం పెట్టలేదు. కలెక్షన్లు.. కమీషన్లు దండుకోవడానికి ఆ పార్టీ పెట్టారు. గతంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ అలయన్స్‌లో రబ్బరు చెప్పుల హరీష్ రావును మంత్రి అయ్యాడు" అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు.



**మహేశ్వర్ రెడ్డి కలెక్షన్స్ బాగా చేస్తున్నారు....**

కాంగ్రెస్ పుణ్యాన మీ మామ కేసిఆర్ సీఎం అయ్యాడు.. మీ బావ లీడర్ అయ్యిండు. కేకే మహేందర్ రెడ్డినీ కాదని కేటీఆర్‌కి టిక్కెట్ ఇచ్చి కేసీఆర్, మహేందర్ రెడ్డికి అన్యాయం చేశారు. రాజ్యాంగం కూడా తెలియకుండా మళ్లీ ఎన్నికలు పెడితే 100 సీట్లు వస్తాయి అంటున్నారు సిగ్గు లేకుండా.. ఒక్క పార్లమెంట్ సీటు అయిన గెలుచుకున్నారా మీరు. ఇన్ని ట్వీట్లు పెట్టీ ఎక్స్ ప్లాట్ ఫారంను అబద్ధపు ప్రచారం కోసం బాగా ఉపయోగిస్తు న్నారని ఎలాన్ మాస్క్ అభినందించారనీ భావిస్తున్నారట. బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు పదవి ఇచ్చి.. రూమ్ ఇచ్చాం. కానీ మహేశ్వర్ రెడ్డి కలెక్షన్స్ బాగా చేస్తున్నారని ఆయన్ను పక్కన పెట్టారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీలో ఉంటే మంత్రి అయ్యే వాడిని అని కలలు కంటున్నాడు.అందుకే ఏఐసీసీ నేతలు ఏం అనుకుంటున్నారనేది చెబుతున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి బ్రహ్మాండంగా మరో పదేళ్లు సీఎంగా కొనసాగుతాడు. అదృష్టం కొద్దీ మహేశ్వర్ రెడ్డి గెలిచాడు. బీజేపీ నేతగా ఉండి మేము అధికారంలోకి వస్తామని కూడా చెప్పకుం డా..బీఆర్ఎస్ వస్తుందని చెబుతున్నాడని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

# జిల్లాస్థాయి కాంగ్రెస్ సేవ దళ్ సర్వసభ్య సమావేశం

**జగిత్యాల ( మన వెలుగు ) నవంబర్ 03 :** తెలంగాణ ప్రదేశ్ సేవాదళ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మిద్దెల జితేందర్ ఆదేశానుసారం జగిత్యాల జిల్లా సేవాదళ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య తీర్మానం 20వ తేదీన అఖిల భారత సేవాదళ్ కాంగ్రెస్ వారోత్సవాలు కార్యక్రమం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ గాంధీభవన్లో జరుగు సమావేశం గురించి చర్చించడానికి జిల్లా స్థాయిలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందే మారుతి బాపూజీ జిల్లా ఉపాధ్యక్షులు భూమా చారి ఆధ్వర్యములో జిల్లా కార్యవర్గ సభ్యులుసింగరపు అశోక్ మరియు నాసర్ నియోజకవర్గ ఇన్చార్జులు టౌన్ ప్రెసిడెంట్లు నాయకులు పాల్గొనడం జరిగింది



## బాధ్యుల పై కఠినంగా చర్యలు తీసుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**భూపాలపల్లి ( మన వెలుగు ) నవంబర్ 03 :**వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి శిశువు మరణానికి కారణమైన బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత మహిళలను కలిసి వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు, జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ... కాటారం మండల%శీ% లోనీ దంతాలపల్లి గ్రామానికి చెందిన తోట హరిత గత సోమవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా డాక్టర్ మౌనిక సాధారణ డెలివరీ అవుతుందని చెప్పి మూడు రోజులు హాస్పిటల్ లో ఉంచి సరి అయిన వైద్యం అందించక పోవడంతో కడుపులో శిశువు చనిపోవడం జరిగిందని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మరణించిందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రు లో సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. సమస్యలపై స్పందించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, ఈ విషయంపై కలెక్టర్ ,స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జోడు శ్రీనివాస్, ఊర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి, పంతకాని సడవలి, నరివెద్ది శ్రీను, జక్కు శ్రావణ్ ,వంగళ రాజేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ప్రారంభం కానున్న శబరిమల అయ్యప్ప స్వామి యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**కేరళ ( మన వెలుగు ) నవంబర్ 03 :** గత ఏడాది శబరిమల యాత్రా సీజన్‌లో 15 లక్షల మంది భక్తులకు అన్నదానం చేసినట్లు కేరళ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వాసవన్ తెలిపారు. ఈసారి 20 లక్షల మంది భక్తులకు సన్నిధానం వద్ద అన్నదానానికి సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే, ఈ ఏడాది శబరిమల యాత్రా సీజన్ లో 13,600 మంది పోలీసులు, 2,500 ఫైర్, రెస్క్యూ ఆపరేషన్ సిబ్బంది, 1000 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించనున్నారు. అలాగే, టీడీబీ రైల్వే స్టేషన్ల దగ్గర అదనపు పోలీస్ సిబ్బందిని, అటవీ శాఖ 132 సేవా కేంద్రాలను ఏర్పాటు చేసింది. 1500 ఎకో గార్డ్స్ శబరిమలకు వచ్చే భక్తులకు సహాయం చేయనున్నారు. వీటితో పాటు ఇరుముడితో శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులకు కొన్ని రోజుల కిందట పౌర విమానయాన శాఖ రూల్స్ సడలించింది. సెక్యూరిటీ స్కానింగ్ తర్వాత అయ్యప్ప భక్తులు ఇరుముడితో నేరుగా విమాన క్యాబిన్ లోనే ప్రయాణించే ఛాన్స్ కల్పించింది.

## బిఎస్ఐ మండల కార్యవర్గం ఎన్నిక



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 03 :** మండల కేంద్రమైన ముధోల్ లోని నాగార్జున నగర్ బుద్ధ విహారలో భారతీయ బౌద్ధ మహాసభ ముధోల్ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు రమేష్‌బాబు వాఘమారే సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగాధర్ సొన్కాంబ్లే, ప్రధాన కార్యదర్శిగా అశోక్ వాగ్మారే, కోశాధి కారిగా పరమేష్ దుమనే, సంస్కార విభాగము ఉపాధ్య క్షుడుగా ప్రకాష్ టోకరే,సంరక్షణ విభాగం ఉపాధ్యక్షులు విశ్వంబర్ జోంద్లే, ఆర్గనైజర్లుగా శంకర్ వాఘ్మరే, దత్తారం దేవ్కే,శ్రవణ్ సోన్కంబ్లే, లక్ష్మణ్ దాస,రాజారామ్ జుల్పేకర్, శెంబు భోజన్నను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ నిర్మల్ జిల్లా శాఖల నిర్వా హకులు సంజీవ్ సుస్లేకర్, గంగాధర్ శృంగారే, సంజీవ్ గాదేవార్, నాగోరావు జోంద్లే, అశోక్, కొంతం రాజేశ్వర్, అమృత్ తర్టే, భోజరామ్ వాఘ్మారే, గౌతమ్ సోంకాంబ్లే, తదితరులు పాల్గొన్నారు.ద

## క్రియాశీల సభ్యత్వం తోనే బిజెపిలో మంచి గుర్తింపు

### బిజెపి పార్టీలో క్రియాశీలక అభ్యత్వం ద్వారా భవిష్యత్తులో మంచి గుర్తింపు

### భైంసా లో క్రియాశీలక సభ్యత్వాలు అందజేత కార్యక్రమం

### ముధోల్ నియోజకవర్గంలో సభ్యత్వం నమోదుకు విస్తృత స్పందన



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 03 :**భైంసా బిజెపి పార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీసుకుంటే భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉండే అవకాశం ఉందని బిజెపి సభ్యత్వ నమోదు జిల్లా కోఆర్డినేటర్ సిరం సుష్మా రెడ్డి, భైంసా మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండారి అశోక్ అన్నారు. జిన్నింగ్ ఫ్యాక్టరీలో జరిగిన ఈ కార్యక్ర మంలో వలెగాం గ్రామానికి చెందిన గంగా ప్రసాద్ 521 క్రియాశీలక సభ్యత్వాలు చేపట్టినందుకు అభినందిం చారు.ఈ కార్యక్రమంలో 100కు పైగా ప్రాథమిక సభ్యత్వా లు పొందిన వారికి క్రియాశీలక సభ్యత్వాలు అందజేశారు. ముధోల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ నాయకత్వంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుదాకర్, జగత్ పటేల్, ఆకాష్, హరి, రమేష్ పటేల్, సత్యనారాయణరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అతి త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

## భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు



**యాదాద్రి ( మన వెలుగు ) నవంబర్ 03 :**కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్రంలో అతి త్వరలో తీసుకువస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం పవర్ ప్లాంట్ రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిబంధనలను అనుసరించి గ్రీన్ ఎనర్జీని అందించేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, పవన విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.హుజూర్‌నగర్ నియోజకవర్గం గడ్డిపల్లిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడు తూ... ముందు చెప్పినట్లే 2025మే నాటికి వైటీపీఎస్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిస్తామని తెలిపారు. 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అనుసంధానం చేస్తామని అన్నారు. తెలంగాణవ్యాప్తంగా గృహ, వ్యవ సాయ, పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని చెప్పారు. అధికారిక అంచనాల ప్రకారం 2028-29 నాటికి 24,488 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. 2034-38 నాటికి 35,800 మెగావాట్ల విద్యుత్ రాష్ట్రానికి అవసరం ఉంటుందని అన్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు 20000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పాలసీ కోసం విద్యుత్ రంగంలో అపార అనుభవం ఉన్న నిష్ణాతులను, అను భవజ్ఞుల సలహాలతో ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. శాసనసభలో చర్చలు జరిపి అందరి సహకారంతో ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలో రాష్ట్రంలోకి బహుళ జాతి సంస్థలు పెద్ద ఎత్తున తరలి రాబోతున్నాయని తెలిపారు.వాటికి అనుగుణంగా విద్యుత్ అందించేందుకు ముందస్తు ప్రణాళికతో ముం దుకు పోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం.....**

పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు సంక్షేమ విద్యార్థుల మెస్ చార్జీలకు ఒక్క రూపాయి పెంచలేదు. బడుగు బలహీన వర్గాల కోసమే తెలంగాణ తెచ్చుకున్నాం. పదేళ్లు కేసీఆర్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్ కూడా పనులు చేయలేదు.. 20 నెలల్లో మా ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నాం. మన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో వసతులు కల్పిస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం గత ఏడాది రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ. 70 కోట్లు కేటాయించింది.. కానీ మా ప్రభుత్వం ఒకే ఏడాది రూ.5 వేల కోట్లు కేటాయించి నిరుపేద పిల్లలపై మాకున్న చిత్తశుద్ధిని చాటాం. అద్భుతమైన తెలంగాణను ఆవిష్కరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రిమండలి రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నాం. ఈ రాష్ట్ర సంపద ప్రజలకు ఉపయోగపడాలి కానీ పాలకులు పంచుకోవడానికి కాదు" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత పాలకులది




**నాగర్ కర్నూలు ( మన వెలుగు ) నవంబర్ 03 :**ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత పాలకులదేనని పదేళ్లు పాలన చేసి ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి 10 నెలల ప్రభుత్వంపై బురదజల్లడం సిగ్గుచేటని ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన నాగర్ కర్నూలులో మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ కానీ రైతులకు తప్పక మాఫీ జరుగుతుందన్నారు. రూ. 1.20 కోట్లతో ఉమామహేశ్వర ఆలయాన్ని ప్రభుత్వం మరింత అభివృద్ధి చేయనుందని మంత్రి జూపల్లి తెలిపారు.రైతు భరోసా విషయంలో పంట భూముల్లో ప్రక్షాళన జరుగుతుంది కాబట్టి కొంత ఆలస్యం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో గ్రంథాలయాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే ఈ రోజు తాము ఏ పని చేయాల్సి వచ్చేది కాదని అన్నారు.నాగార్జున సాగర్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇందులో భాగంగా సాగర్ బ్యాక్ వాటర్‌లో వాటర్ స్పోర్ట్స్ అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అలాగే, నాగార్జున సాగర్, బుద్ధవనంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో స్టార్ హోటళ్లు నిర్మిస్తామని వెల్లడించారు.కాగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డి సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల అమలు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలతోపాటు దేశాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఉద్యోగ నియామకాల అంశంలో సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సాధించిన ప్రగతిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సీఎం రేవంత్ శనివారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు స్పందించిన హరీశ్ రావు... సీఎం పేర్కొన్న అంశాలను తప్పుబడుతూ కౌంటరిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలనే కాక దేశాన్నే తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 1,61,000 పోస్టులు భర్తీ చేసిందన్నారు. కానీ ఈ నియామకాలపై సీఎం తప్పుడు ప్రచారం చేయడం దురదృష్టకరమని హరీశ్ వాపోయారు. ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉన్న నియామక పత్రాలను ఇచ్చి ఆయా నియామకాలు తామే చేసినట్టు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.

# ఏపీలో కొత్త రేషన్ కార్డులు

## అర్హతలు ఖరారు...పాతవి రద్దు

**ఆంధ్రప్రదేశ్ ( మన వెలుగు ) నవంబర్ 03 :**ఏపి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచింది. గత ప్రభుత్వ హయాం నుంచి పెండింగ్ లో ఉన్న కొత్త రేషన్ కార్డుల మంజూరు పైన అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది.అర్హతలను ఖరారు చేసింది. పాత రేషన్ కార్డులను రద్దు చేసి వాటి స్థానంలో కొత్తవి జారీ చేయనుంది. అదే విధంగా.. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రాతిపదికగా మారటంతో.. అర్హతల విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది.

**కొత్త రేషన్ కార్డులు..**

ఏపీలో వచ్చే సంక్రాంతి నాటికి కొత్త రేషన్ కార్డుల మంజూరు పైన ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అర్హత కలిగిన వారికి కొత్త కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. అందులో భాగంగా కొత్తగా వివాహం చేసుకున్న జంటలతో పాటుగా ప్రభుత్వ నిర్దేశిత మార్గదర్శకాలను అనుగుణంగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అదే విధంగా ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులను రీ డిజైనింగ్ చేయాలని డిసైడ్ అయింది. అందులో భాగంగా ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులను రద్దు చేసి కొత్తగా అందరికీ కొత్త డిజైన్ తో కార్డులు అందించనున్నారు.

**అధికారుల కసరత్తు...**

కొత్త కార్డుల తయారీతో పాటుగా నూతన కార్డుల మంజూరు విషయంలో ప్రభుత్వం పైన అధికంగా భారం లేకుండా పౌర సరఫరాల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే లేత పసుపు రంగు కార్డుపై రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని ముద్రించిన నమూనాను ప్రభుత్వ ఆమోదం కోసం పంపారు. గత ప్రభుత్వంలో కొత్త కార్డుల కోసం వచ్చిన 30,611 దరఖాస్తులతోపాటు స్ప్లిట్ కార్డుల కోసం 46,918 వచ్చాయి. సభ్యుల చేర్పుల కోసం 2,13,007 దరఖాస్తులు రాగా.. ఇక, తొలగింపు కోసం వచ్చినవి 36,588 గా అధికారులు వెల్లడించారు. చిరునామా మార్పు కోసం వచ్చిన 8,263 దరఖాస్తులతో పాటుగా కార్డుల సరెండర్ కోసం వచ్చినవి 685 ఉన్నాయి. ఇవన్నీ కలిపి మొత్తం 3,36,072 దరఖాస్తులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు.




**జనవరిలో పంపిణీ...**

ప్రస్తుతం రాష్ట్రంలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. కాగా, వాటిల్లో 90 లక్షల కార్డులను జాతీయ ఆహార భద్రత చట్టం కింద గుర్తించారు. వీటికి ఉచిత బియ్యం, కందిపప్పు, పంచదార తదితర సరుకులపై రాయితీ అందుతోంది. మిగిలిన కార్డులకు ఉచిత బియ్యంతోపాటు కందిపప్పు, పంచదార, జొన్నలు, రాగులు తదితర సరుకులు అందుతున్నాయి. వీటిపై ఇస్తున్న సబ్సిడీకి అయ్యే ఆర్థిక భారం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. దీంతో, ప్రభుత్వం పై అదనపు భారం పడకుండా కొత్త రేషన్ కార్డుల మంజూరు పైన అధికారుల యంత్రాంగం కసరత్తు చేస్తోంది. జనవరిలో జన్మభూమి -2 ప్రారంభానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఆ సమయంలోనే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వం సూత్ర ప్రాయంగా నిర్ణయించింది. ఈ నెల 6న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# స్వర్ణలో ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు



### సారంగాపూర్ మండల కేంద్రంలో అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

### కలం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్సవం

### స్వాతంత్ర పోరాటంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పాత్ర కు నివాళులు

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 03 :**సారంగాపూర్ మండల కేంద్రంతోపాటు స్వర్ణ గ్రామాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి మరియు స్వాతంత్ర సమరయోధుడు అయిన అబుల్ కలాం ఆజాద్ సేవలను గౌరవించేందుకు ఈ ఉత్సవం కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జరగింది.ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్, సారంగాపూర్ మండల అధ్యక్షులు సయ్యద్ నాయీముద్దీన్, స్వర్ణ గ్రామ అధ్యక్షులు అబ్దుల్ జమీర్ తదితరులు పాల్గొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించినట్లు మరియు స్వాతంత్రానంతరం దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా, దేశంలో విద్య, వైజ్ఞానిక, సాంకేతిక అభివృద్ధికి తనదైన రీతిలో ప్రణాళిక రూపొందించినట్లు నాయకులు గుర్తుచేశారు.

